రతీమన్మథము

ద్విపద కావ్యము



కృతికర్త :

'విద్వాన్,' పింజల సోమశేఖరరావు

సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి

ప్రతులు 500

విభవ : శిశిరము 1988

మూల్యము రు. 5-00

ప్రతులకు :
పింజల సోమశేఖరరావు
రావూరిపేట, వేటపాలెము
చీరాల తాలూకా
ప్రకాశంజిల్లా
పిన్‌కోడ్ నెం. 522 187

ముద్రణ
నవోదయ ఆర్టుప్రింటర్స్, చీరాల.

నివేదనము

"రతీమన్మథము", ద్విపదగా దేశి కవితా మార్గమున సాగిన నా మధుర కవిత. సంస్కృతాంధ్ర సాహిత్యాలలో సాగర సంగమంగా సామరస్య సౌమనస్యాలతో సుప్రయుక్తములైయున్న కాళిదాస శ్రీనాథుల కవిత లాకళించుకొని పెల్లుబికిన భావతరంగాలతో నా కైతకేళియ తీగెలు మీటి తెనుగు తీయముల తేటగా పాటగా పాడుకొన్న సుశ్రావ్య సుమధుర కావ్యమిది.


ఇటీవల నా అముద్రితాల ముసుగు దొంతరల్లో దాగుడు మూతలాడుకొనుచున్న నా చిన్నారి కైతకొమరి తల కదలించినప్పుడు "నన్ను చెదలుపాలు చేయకుమా" యని సుందర మందస్మేరముతో చిందులు ద్రొక్కుచు ముందు నిలబడినట్లు, నాకొక స్ఫురణ కలిగించినది.

దీనికెంతో కలిసి వచ్చినట్లు ఉన్నత పాఠశాలలో మాకు విద్యార్థియై ఇంతో అంతో నా తెలుగు తీయములందుకొన్న చి॥ బాసం వెంకటేశ్వర్లు తన సుందర సౌధ నిర్మాణమునకు వాస్తు నిర్ణేతగా నన్నె యెన్నుకొని తత్ప్రవేశ మహోత్సవ సంవత్సరమున గురుభక్తి విశ్వా

సాల పురస్కారంగా సమర్పించిన పారితోషిక ద్రవ్యముతో రంగస్థల నాటకాలలో స్త్రీ పాత్రాభినయించి కళాకారత నెఱపిన స్వర్గీయ బూసం సుబ్బారావుగారు అతనికి పితృదేవుడూ, నాకు బాల్య పరిచితుడూ అయినందున ఆయన స్మృత్యంకముగాను, తెలుగమ్మ అందాల అడుగుదమ్ములకు అపరంజిమణి మంజీరముగాను ఉభయథా ఉపయుక్తపడ వెలువరింపగలిగినందులకెంతో సంతోషించుచున్నాను.

ఇట్లు

గ్రంథకర్త.



ఓమ్

రతీమన్మథము

ద్విపద

-: ప్రథమసర్గ :-

శ్రీ విశాలాక్షీ పరీత వామాంగు
సేవించి కాశికా శ్రీ, విశ్వనాథు
గణపతి బూజించి గటిః మ్రొక్కి యతు
ప్రణుతించి పుస్తక పాణి యావాణి.
నన్నయ మొదలగు చిన్నయదాక
ఎన్నిక గావించి ఎల్ల సత్కవుల
కాళిదాసుని మహాకావ్యానుసరణి
మాలక శ్రీనాథు మార్గాను కరణి
తనరార రతిమన్మథంబను గాథ
తెనుఃగు తీయమ్మాత్రల ద్విపద గావింతు
వినరయ్య బుధులారా! విజ్ఞానులారా!
వినమితుండ నగుచు విన్నవించెదను

దక్షాధ్వరము నాడు తండ్రిపై నల్గి
దాక్షాయణీదేవి తనువు చాలింప

యోగాగ్ని దగ్ధంబు నొందిన మీద
భోగి భూషణుడు విరాగి యైనాడు
ఇతరకాంతా విషయేచ్ఛను మాని
యతచిత్తుడై తపమాచరింపంగ
పావన గంగాప్రవాహ సిక్తంబు
దేవదారు ద్రుమాధిక్య యుక్తంబు
కస్తూరికా దివ్య గంధ బంధురము
శస్త కిన్నరగాన సంశోభితంబు
చలికొండ చరియపై సలుపుచుండె
ఎలమి తపోనిష్ఠ కృత్తివాసుండు.
సురపొన్న పూవులు సొరిది గీలించి
ధరియించి మృదుభూర్జ తరువల్కలములు
అలది మనశ్శిల అవయవంబులను
శిలల గూర్చుండిరి శివదూతలెల్ల.

బసవడు పెనుఱంకె వైచి నాడపుడు
పసగల హిమగిరి వనభూములందు
పచ్చిక మేయుచు అచ్చోట జారు
స్వచ్ఛ జలంబుల సంతృప్తి గ్రోలి
మేఘ గర్జనలతో మేలంబులాడు
ఆ ఘన గర్జకు అచట జరించు

పింగంబు లేగ్గుబు చెదరి పారినవి
భంగంబుగని యెల్గుబంట్లు తేరినవి
యోగాగ్ని దగ్ధంబు నొందిన సతియు
ఆ గిరిజాతయై అవతారమెత్తె
పర్వతేంద్రుడు హిమవంతునియింట
పార్వతి యనుపేర బరగుచున్నయది
పరిణయ యోగ్యమౌ ప్రాయంబు నొంది
పరమేశు నెమ్మేని పొలొందనేమొః
హరునకు పరిచర్య లాచరింపంగ
నెలి గౌరి తండ్రిచే నియమిత యయ్యె.
వెలది చేరిక తపో విఘ్నంబ యయ్యు
నెలతాలు పామె సేవలు సమ్మతించె.

పూవులు పూజకు ప్రోవులు సేయు
భావించి కుశ పల్లవములు చేకూర్చు
కడవలతో నెత్తి గంగాజలమ్ము
ఉడుగక ఆశ్రమ మొయ్యన జేర్చు
వేదికా సమ్మార్జ విధి నిర్వహించి
ప్రోదిగా రతనాల ముగ్గులు పెట్టు
గందంబు తీయు- అక్షతలు గావించు
అందించు ధూప దీపాది కంబులను
సేవలు చేయుచు శ్రీగిరి పుత్రి
కావించు శివపాద కమలార్చనంబు

-: ద్వితీయసర్గ :-

ఆకాల మునసె లోకానీకములకు
భీకరాకారుడై పేర్చి బలంబు
తారకుం డనువాడు మారకుండగుచు
ఘోరార్తి పఱచె ముక్కోటి దేవతల
ఇంద్రపురస్కృతు లెల్ల దిక్పతులు
సాంద్ర విషాద విషణ్ణాత్ము లగుచు
దైత్యాధముని పీడ తలగించు కొనగ
సత్యలోకమునకు జనిరెల్ల సురలు.

అచట పద్మాసనా ధ్యాపియౌవాని
ప్రమిత లోకాల ప్రభవ కారణుని
వాణీ మనోనాధు బ్రహ్మనుజూచి
పాణులు ముకుళించి ప్రణుతించి రిట్లు

ఎవడు బీజమ్ముంచె ఈ జలమ్ములను
అవు - చరాచరములౌ - అఖిల లోకములు
ఎవడు సృష్టికి - పూర్వ మేకమై యుండి
అవల సత్త్వరజస్త మోఽన్వితుండగుచు
బ్రహ్మ విష్ణు మహేశ్వ రాకృతుల్బూని
బ్రహ్మాండములను నిర్వర్తించుటకును

ఇష్ట ప్రకారమీ యెల్ల లోకముల
సృష్టించు - పోషించు నష్టంబొనర్చు?
ఎవడు నిస్పృహచే ఏకంబునుండి
ప్రవిభాజ్యమై ద్విధా భావంబునొంది
ప్రాదుర్భవించు సర్వప్రాణులకును
తా దల్లి దండ్రులై తనరారుచుండు
ఎవని నిద్ర ప్రళయ మెల్ల లోకముల
కెవని మేల్కొలగు సృష్టి యీజగతి
ఎవనికి ఓంకార మేపారు గద్దె
ఎవని నిట్టూర్పులై ఎసగు వేదములు
ఎవడు సర్వాధిపు డెవడు సర్వజ్ఞు
డెవడు సర్వేశ్వరుం డెవడు నియంత?

అతనిని బ్రణుతింతు మఖిలలోకేశు
అతిభక్తితో నని అమరేంద్రముఖులు
శ్రీరత్న కోటీర శిరములు వంచి
నీరాజనములుగా నిలబడి రంత

సరసిజాసనుడు ప్రసన్నాత్ముడగుచు
పరమాదరంబున - ప్రశ్నంబు చేసె
ఇదియేమి సురలార! యిట్లుండినారు?
వదనంబులందు వైవర్ణ్యంబు తోచె

ఇంద్రాణి వజ్రి మిడేలనో గాని
సౌందర్య కాంతిచ్ఛటల్ సమసి కన్పడును
వరుణు పాశ మిదేల? గరుడ మంత్రమున
పరిహృత వీర్యమౌ ఫణిరీతి దోచు
గదలేని ధనదుని కరము జూడ
ఎదలోని పరిభవ మెఱుగంగజేయు
దండపాణి ప్రచండ దండంబు జూడ
మొండిబారి అలాత మోయనదోచు
అగ్ని దేవుని జూడ అదియేమొ గాని
భగ్న మనోరథు పగిది కన్పించు
వాయువు లేలకో పర్యాకులతను
పాయరు రుద్ర ప్రవాహంబులట్లు
ద్వాద శాదిత్యులు బాసుల్గాక
యీ దశ నొందుట కేమి కారణము?
ఇదియేమి ఋషులు వనౌకండురను
వదలి చంద్రికకళలు వంచిరి తలలు?
లబ్ధ ప్రతిష్ఠులై లలినుండు మీరు
స్తబ్ధ మానులగుచు శత్రులచేత
అపవాదమున లొంగ నాను సామాన్య
మపహృత విభవులై రౌరా! అట్లుమీరు
దేవతలార! మీ దీనతా స్థితిని
వే వచియింపుడీ విశదంబు గాగ

లోకాల సంసృష్టి కే కర్త నేను
లోకాల యేల్బడి కే కర్త లీరు

అని - ఆడుగంగ బృహస్పతివంక
కనులు వే యింటి తోడను జూచె నింద్రు
డతని ద్వినేత్రంబు లా దేవనాథు
శత దళంబుల కన్న చాల ఘనములు
సురలకు మంత్రియై గురుడయి యుండి
సురల హితంబునే చూచు వాడెపుడు
అమరేంద్రు చూపుల అర్థ మెఱింగి
కమల గర్భుని తోడ - కడగె - తాబల్కి
కరములు ముకుళించి కమ్రి నమ్రతను
కరము నివేదించె కడగండ్ల నెల్ల

పరమేష్ఠి! నీ వర ప్రాబల్యము నను
సురవైరి తారకా సురు డెసరేగి
భీమ బలుండౌచు - పీడించుచుండె
ధూమ కేతువువోలె తోచి లోకముల
భీతిల్లు రవివాని వీటిలోనుండు
మాతలందున్నట్టి ఆతప్మిహాలు
పూయుటకై సరిపోవు నెండలనె
కాయంగ వలయును కట్టిట వెదక

ముక్కంటి సిగపైని పూవు కాబడిన
ఒక్క ఆ కళమాని తక్కిన అన్ని
కళలతో సేవింప గావలె నెప్డు
నెలరాజు తప్పక పొలదిండి రాజు
అనిలుండు పుష్పాప హరణ సాధ్వసత
తన విహార క్రియా వ్యావృత్తుడగుచు
లలి - తాళ వృంతాని లము మించకుండ
మెలపున వాని ప్రక్కలనుండి వీచు
ఋతువులు పర్యాయ వృత్తిని మాని
దితిజాధిపునకు - ప్రీతిని గూర్పవలసి
ప్రసవ సంభార తత్పరత వహించి
మసల కన్నియు - ఒక్కమారు సేవించు
కడలి రాజాతని కరుణార్ధి యగుచు
ఉడుగుర లర్పింప యోగ్యరత్నములు
పరిపక్వమున కవి వచ్చెడుదాక
వరుస నిరీక్షించు వారి గర్భమున
పడగల మణులతో వాసుకి మొదలు
పడగ దారులు రేల వాని గృహాన
వారక దివ్వెకంబములందు నిలిచి
ఆరని దీపంబు లై వెల్గు చుండ్రి
అనిమిషేంద్రుడు వాని - అనుకంప కొఱకు
అనుపమ కల్పద్రుమా భరణములు

మానక పంపించి మాటిమాటికిని
దానవేంద్రు కృపకు — తా పాత్రుడగును
ఇంత సేవించిన — ఎల్లలోకముల
ఎంతేని పీడించు — ఏ మనువాడ
ఎప్పుడు ప్రత్యుపకృతి — ఏ పారు దుష్ట
డుప కారముల శాంతి నొందెడు వాడె
సురవధూ సుకుమార సుందర స్నిగ్ధ
కరలూన పల్లవాం కురములు కల్గి
నందనద్రుమము లా నరమాంస భోక్త
లందించు నలుకల కలవాటు పడియె
చెలగొన్న నిర్జర స్త్రీ లా సురారి
మలచి నిద్రించుచో దొరలు కన్నీళ్ల
తడిసిన తాళవృంతముల వీచెదరు
కడిమి — ఊర్పులగాలి కన్న మించకను
సూరాశ్వ ఖుర పుట క్షుణ్ణంబులైన
మేరు మహీధర భూరి శృంగములు
పిడక — ఆతని వేశ్మంబులందు
క్రీడాచలము లట్లు కీల్కొల్పనయ్యె
దిగిన మదావిలో దీర్ఘంబు లౌచు
గగన గంగాంబువుల్ కలక బారినవి
కాని, లే వంపిష్ట కాంచనాజ్జములు
వాని క్రీడా సరోవరముల గాని

తారకు డగపడి తాడించు ననుచు
పోరిప్పుడు విమానముల మీద సురలు
పిడిలి లోకాలు వీక్షించు కోర్కె
పాడు వడియె వ్యోమ పథము లవెల్ల
క్రతుభుజులకు మాకు గాకుండ జేసి
క్రతువులందలి హవిర్భాగంబు లెల్ల
మాయావి అగుచు ఆ మాంస భుజుండు
పాయక హరియించు వాడయ్యె నేడు
చిర సమార్జితము ఊర్జితము నైనట్టి
హరిహయు యశమును హరియించి వట్లు
హరియించి నాడు గా హరిహయు హయము
ఉరుతరోచ్ఛ్రితరంబు ఉచ్చైశ్శ్రవమును
సన్ని పాతము వల్ల సారవంతంబు
లన్ని — ఔషధములు వ్యర్థ మైనట్లు
అమూర్త చిత్తునియందు మాచేయు
సామాద్య పాయముల్ సాగితావయ్యె
శ్రీమహావిష్ణుని చేతి చక్రంబు
మేము నమ్ముకొనిన మేటి ఆయుధము
కుంఠితంబై అది క్రూర రాక్షసుని
కంఠ నిష్కంబుగా గావింప బడియె
ఐరావతము గెల్చినట్టి ఆ దైత్యు
క్రూర మదేభముల్ గోరాడు చిప్ప

వలి పుష్కలావర్త కాది మేఘముల
ఆలరి వప్రక్రీడ లభ్యసించెడివి
ఇచ్చింపు మోక్షంబు నెవ్వ డాతండు
విచ్ఛేదమును గోరు పెన గర్మములకు
అటువలె తారకు అంత మొందింప
పుటియింపు సేనాని గాగ మా కొకని
సేనాని తా దేవ సేనావనుడుగ
వాని ముందిడుకొని వాసవుడిపుడు
వెలయున్న ప్రీనట్లు శ్రీ జయాంగనను
మలల గ్రిహించు – ఆ మనుజాదు నుండి

అని – బృహస్పతి మరులాపి వంతటనె
వనజ గర్భుడు తాను పలుకుట యెల్ల
ఈజము వసంతర యొగి పెనువాన
తుసిపిన యట్లులు కొమ రాలెనపుడు

నెరవేరు మీకోర్కి నిర్జరులార!
మరికొంత కాలంబు మసలంగవలయు
వేగిర పడకుడీ విబుధ సేనాని
నే గాదు సృజియింప నిజము వచింతు
నావల్ల వృద్ధిగ నంజాలి నాడు
నావల్ల నే నాశ నం బది యెట్లు

పెంచిన చెట్టది విసపు జెట్టైన
త్రుంచుట యొప్పౌనో? తొదరి చేజేత
సురలచే జావమి సురవైరి కోరె
వరము లేనవి యీయ వలసివచ్చినది
భువన దాహము వాని ఘాతకపోఁటగ్ని
లవి యిచ్చి అప్పతి అమాత్రిమహుడు
సమరోద్భవుడు వాడు సమర కౌశలుడు
సమయింపగా వాని వాల రెవ్వారు
తారకుని శిశు మారకుండొకడె
మారకుండై పట్టి మడియించువాడు
పరమేశ్వరుడు తమః పారమైనట్టి
పరమాత్మయై వ్రతి భాసించువాడు
అతి శయ శక్తి ప్రభాతిరోచిష్ణు
డతని దెలియలేము హరియును నేను
అర వధ కార్యార్థ తా మీర లిప్పు
డరిగి - ఒజ్జ్వటిచేయ యత్నింపవలయు
నీలలోహితుని - ఆ నియతిని బాప
శైలసుతా దివ్య సౌందర్యమునకు
ఎటుల - అయస్కాంత మినుము గ్రహించు
అటుల - ఆకర్షింపు డా యయ్య మనసు

శివ వీర్యము ధరింప శివయె చాలినది
శివ పార్వతుల యోగసిద్ధి మీసిద్ధి
శివకుమారుడు మీకు చేకూర్చు జయము
శివములు మీకౌను సిద్ధ మటంచు
అంతర్హితుండయ్యె – అయ్యబ్జయోని
అంత – కర్తవ్య సమాయత్తులగుచు
దినమున కేగిరి దేవతలెల్ల
దివి జాదులు మనెడు దినములు సెల్ల

-: తృతీయ సర్గ :-

తలపులు మీర సుధర్మాసనమున
కొలువుండి సురలతో గోత్రభేదనుడు
తలపోసె ముక్కంటి తలపు మళ్లింప
తలపులచాలియే తగిన వాడంచు
మది – తలపోసిన మాత్రంబు లోనె
మదవతీ భ్రూలతా మహిత శృంగంబు
లలితేక్షు చాపంబు రతి వలయాంక
కలిత భుజావల గ్నంబు గావించి
సహకార పల్లవా స్త్రంబును తనదు
సహచారుడైన వసంతున కిచ్చి
చెచ్చెర వచ్చి శచీ నా థుముందు
పచ్చవిల్కాడు తా ప్రణమిల్లి నిలిచె

సురపతి తనవేయి చూపులనపుడు
సురలనుండి మరల్చి మరునందు నిలిపె
ఆవశ్యకతను బట్టి - ఆశ్రితులందు
భావగౌరవములు ప్రభువులకుండు
వాసవు - ఆజ్ఞచే వలరాచవాడు
ఆ సన్నిహితమం దాసీను డగుచు
వినయంబు మీరంగ విబుధేంద్రు జూచి
మనసిజుం డప్పుడు మాటాడె నిట్లు

నను నియమింపుమో నాకరాజేంద్ర!
పనియేమి నావల్ల వాంఛించినావో?
ఎవడు నీ పదవిపై - ఇచ్ఛవహించి
తవిలి దీర్ఘ తపంబు తా జేయువాడో
వాని చెల్వపు మదీయానూన సూన
బాణంబునకు కట్టు పడ జేయువాడ
ఎవడు నీ కహితుండు భవబంధరహిత
మవు ముక్తి మార్గంబు నందనున్నాడో?
వడిగ జెప్పుము వజ్రిభూ! వాని పూబోండ్ల
కడగంటి చూపుల గట్టిపై చెదరు
ఎవ్వాడు తెల్పు దైత్యేంద్రుడు పగతు
డెవ్వాడు శుక్ర నీత్యర్థగుంఠయిన

పేర్చిన విషయేచ్ఛ విడనాడకుండ
నేర్చిన నీతులు నీటి పాల్సేతు
రూపంబుచే నిన్ను లోగొనె నెవతె
ఆపెను చెప్పు మహా సాధ్వియైన
అపగత లజ్జయై – అరుదెంచి నీకు
విపుల కంఠాశ్లేష విభవ మీ గూర్తు
ఎవ్వతె తెల్పు నిన్నితరాంగ నేచ్ఛ
రవ్వ పాల్సేసి తిరస్కృతు జేసె
తపితి – ఆమె దృఢాను శాపంబుతోడ
పువ్వు సెజ్జపై బడి పొరలాడ జేతు
అసురేంద్రు డెవడు నీ కహితుడు చెప్పుమ
ప్రసవాస్త్రములు చాలు వజ్రి మ దేల?
ఆ లోలకోవస్ఫుటాధర లైన
స్త్రీలకే భయపడ జేయుదు వాని
వేయేల? తూపులు విరులెయయ్యును, స
హా యుండు గ వసంతు డత డొక్కడుండ
అల పినాక ధరుడు త్ర్యంబకు నేని
దళిత ధైర్యుని జేయ దగుదు నిజంబు

అని మన్మథుం డిట్టు లాడి నంతటనె
ఆ నిమిష నాధుడు హర్షంబు నొంది
ఊరువుపై పాద మొయ్యన దింపి
చేరిచె పదపీఠ సీమాగ్రమందు_

ముక్కోటి దేవతల్ ముందు కోరెదీవి
ముక్కంటి మతివిభ్రమ మొక్కటే గాన
అడుగ కుంచనె మారు మదిసేయ నిల్క
ఒడయని కది యెంతో ఒనగూడినాగ
మిత్ర త్వమెసకొన మీ వంకజూచి
వృత్రారి సురారి తా వే[illegible]తో బలికె

ఓసఖా మదనా: నా కుశయాస్త్ర ములుగ
శాసించు నీవును వజ్రాయుధంబు
తపసుల యెడ కుంఠితంబు వజ్రంబు
ఉపయోక్త మగుదు నీ వాతత నన్నిటను
నలినాస్త్ర: నీ శక్తి తెలిసియె నిన్ను
తలచితి నొక మహాకార్య మం దునువ
మా వహన క్షమంబును జూచి కాదె:
శ్రీ విష్ణు శేషుని సెజ్జగా గొనియె
ఫాలలోచను నేడి బాణ పాతమున
లోలాత్ము గావించ జాలుదు నంచు
మన్మధ: నీవన్న మాటను బట్టి
శ్వస్మతి - అంగీ కృతంబు మాపనికి
అపహృత విభవులై అసురులచేత
కృపణతా స్థితి నొంది రెల్ల దేవతలు
దేవ హితార్థంబు దేవదేవు వయి
నీ వన్నటుల వింటివిం బాన్ప వలయు

శివ వీర్య జనితుడౌ చిన్నారివాడు
దివిజ సేనానియై తేజంబు సూపు
సురవైరి దనుమాడు సురలను బ్రోచు
వర జయశ్రీ వైభవ ప్రాప్తి గాంచు
పరమ యోగితుడైన పరశివు మనము
స్మర! నీదు బాణైక సాధ్యంబుగాన
నియతాత్ముడైన ఆ నీలలోహితుడు
ప్రియతాత్మ పార్వతి వరియింప జేయు
శివుల యోగంబు నీ చేయు యోగంబు
శివ వీర్యము ధరింప శివయె చాలినది
గురు నియుక్త యగుచు - కుధర పుత్రికయు
గిరి శృంగమున - తప స్థిరుడయి యున్న
శివుని సేవింపగా జేరిన దనుచు
ప్రవచించె - అప్స రో వర్గంబు నాకు
ఇదియె మంచి సమయ మిపుడె ఓ మదన!
త్రిదశుల కార్యంబు దీర్చుము వేగ
నగపుత్రి చేత - కాదగిన యూపనికి
తగ నన్నిమేలః పూన్పగ నందు వేమొ?
మొలకకు బీజమే ముఖ్యంబు యయ్యు
జలము ప్రధానావసర మైన యటుల
నీవు ముఖ్యుండవీ దేవకార్యమున
నీ వింట బాణముల్ నిగిడింపకున్న

హరుడు శివా పేక్ష ణాసక్తి గనడు
త్వరపడు మన్మథా! త్వరపడు మోజు
అమర విజయ భూతు డా భూతపతిని
సుమ బాణములచేత సొక్కింప గలవు
నీకె సాధ్యం బిది నేర రింకెవరు
నీ కవన్యము జయశ్రీ కల్గునయ్య!
మూడు కోట్ల సురలు వేడెడు వారు
మూడు లోకాలకుం గూడు నీ ఫలము
ఈపని తీరు నీ చాపంబుచేత
ఏపాటి హింస కానేకాదు మదన!
ఎంత విచిత్ర మోయీ! నీదు శక్తి
ఎంత విస్మయ మోయి! ఎంతద్భుతంబు
అగ్ని దేవు సహాయంబు కమ్మనుచు
అగ్గాలి నెవ్వరు అడుగని యటుల
నీ ప్రియ మిత్రుడై నెగడు నీ చైత్రు
డ పేర్మి తుడుగ సాయంబు నీ కౌను
ఆమె యి – శా ప్రభు నాజ్ఞా ప్రసూన
దామ మొదల దాల్చి తరలెడు నపుడు
మారు భుజస్పర్శ మహిమం దావర్చె
ఐరావతాస్ఫాల నాత్త హస్తమున

ప్రియ సఖుండు మధుడు ప్రేయసి రతియు
భయ విహ్వలత వెంట బాయక రాగ
అమరార్థ మాత్మ నాశము గా మదుండు
హిమగిరి స్థాణ్వాశ్రమము జేరవచ్చె
పరమేశ్వరుని తపో వనిని సమాధి
పటులగు మునులకు – ప్రీతి కాలముగను
కామున కభిమాన కారణుడైన
ఆమని వ్యాపించె – అమున జేసి
దక్షిణోల్లంఘన తా జేసి రవియు
తక్షణ ముత్తరా ధ్వగుడౌట జూచి
దక్షిణాశా కాంత తా నూర్చె ననగ
అ క్షీణ మలయ మందానిల మలరె
మదవతీ మంజీర పద దోహదంబు
లదనున నిసుమంత – అక్కజపడకె
అలమంచు మఱి పొదలం దయ్యశోక
మలదులతో వోచె – అమూలముగను
చివురాకు గజిచేసి వెలగెడు తేంట్ల
శపఠించు నామాక్షరంబులు చెక్క
మామిడి విరితూపు మదునికై మధుడు
ప్రేమతో గూర్చిన విధి మావు లలరె
కొండ గోగులు పూచె – కొండ నెత్తమున
నిండైన రంగుతో నిర్గంధములుగ

ప్రాయికంబుగ పద్మభవుని యీ సృష్టి
పాయు నిండుదనము పరిణతి గనక
అఱగా పుమించిన ఆ కింశుకములు
నెటి - ప్రకాశించుచు నెలవంక లట్లు
వనకాంతలకు మాధవ ప్రాప్తి రతిని
తనరి నట్టి నఖక్షతంబులై తోచె
వనలక్ష్మి తా ఋతు ప్రారంభ మనెడు
తన ముఖ మందు - అందాలు చిందింప
తేటి కాటుక తోడి తిలకంబుదిద్ది
దీటుగా - పెదవుల - చివురు లత్తుకను
వాటించి నట్టులు ప్రచురమై తోచు
తేటులు తిలకముల్ తియ్య మామిడులు
ప్రేంకణ సుమమంజరీ పరాగమ్ము-
అంకింప - తమదృష్టి కాఘాత మపుడు
ఉల్లాసపడి వసంతోదయమ్మనను
లేళ్ల పర్వెత్తు గాలి కెదురు గాగ
మామిడి చిగురుల మత్తెక్కి కూయు
ఆ మగ కోయిల - ఆకూజి తంబె
మదవతీ ప్రణయావమాన వారణకు
మదను డాజ్ఞాపించు మాటగా నయ్యె
చలిపోవ - కింపురుష స్త్రీలు కుంకు
మల పూత పెదవుల మాని నా రపుడు

మొకములు పెల్లకై మొనపి వాసంత
మకరికా తపనలు మానక సేయు
అమ్మథా దయ చిహ్న మౌ తాప మొదవి
చెమ్మట బిందువుల్ చెక్కిళ్ల జాఱ

శివ తపో వనిని వసించు సంయములు
శివమైన - ఆ హతా ప్యాసంతమునకు
యతన పూర్వకముగా - అప్పుకో గలిగి
ర తిశయ మానసి కాది వికృతులు
కాయజుండు రతీ ద్వితీయుడై - అప్పుడు
మ్రోయించి తనచేతి పూవింటి నారి
రాగనే - అనురాగ రస రంజితములు
కాగగ్గె - అచ్చోట గల యెల్ల కవలు
పూవు గిన్నియలోన - పోసిన మధువు
త్రావును ప్రియ తోడ - తా మగతేటి
కొమ్మతో గోకె - తా కున సొక్కియున్న
అ మృగి నల్లని - ఆ మగలేడి
శ్రమ మీరగా నిచ్చె - పతికి - తా - కరిణి
కమల గంధిలమైన గండూష జలము
చెమటచే మకరికల్ చెఱిగిన దాని
సుమ రసాసవమున సోలెడు దాని
ప్రీతితో - ప్రియురాలి చెనగి ముద్దాడు
గీతాంతరమునందు - కింపురుషుండు

చివురాకు పెదవుల జెలువారునట్టి
పువు గుత్తి పాలిండ్ల బొలుపారునట్టి
తీగె యిల్లాండ్రను - శివిరుపు వృక్షములు
కౌగిట నదిమి శాఖా భుజంబులను

కనియును వాసంతిక ములు దృశ్యములు
వినియును - అప్సరోంగనల గానములు
హరు డాత్మ సంధాన పరత మానండు
వెఱమనే నియతుల - వెనటి విఘ్నములు
నందీశ్వరుడు లతా మందిర ద్వార
మందు పసిడి బెత్తు మంది డాపేత
మునుపైన (వేలిడి - ఒక మారుచూడ
వెకిలి చేష్ట ల వెల్ల వీడె భూతములు
నందికేశుని శాసనంబున జేసి
అందు - చెట్లు కదల పశులు మెదలవు
పక్షి గము లవేవి కికుర్రు మనవు
తక్కక - అడవి చిత్తరు వట్టు లుండె
అక్కడ నందికి - అగపడకుండ
మక్కేదురును దప్పి చొత్తెంచు లీల
పువ్వ విలుతుడు (పక్క పొన్న(మాకులను
శివ సమాధి స్థలి జేరె దివ్యగను

దేవదారువు క్రింద తీరచి పట్టి
ఆ వేది - పులిచర్మ మది యొందు పఱచి
ఆసీనుడై యున్న హరుని వీక్షించె
ఆసన్న మరణుడౌ - ఆ మదనుండు.

వీరాసనంబులో వెలికిలి యైన
ఊరు ద్వయంబుపై నుంచిన శివుని
ఆ చేతు లవి రెండు - అంక స్థలమున
పూచిన నెత్తమ్మి పూవులై తోప
ఆసీనుడై యున్న హరుని వీక్షించె
ఆసన్న మరణుడౌ - ఆ మదనుండు.

వే మాఱు పెంజడల్ విడిపోవకుండ
పాముచే గట్టిగా పై కెగజుట్టి
విపు లంబుగా రెండు పేటల నొప్పు
జపమాల కర్ణావ సక్తంబు చేసి
గళ నీలిమము వల్ల గడు నల్లనైన
అల మృగాజినమును వలె వాటు వైచి
ఆసీనుడై యున్న హరుని వీక్షించె
ఆసన్న మర ణుడౌ - ఆ మదనుండు.

చలనమ్ము లేక లేశపు గాంతి గలిగి
అణువ గొల్చెడు తారకల తోడి నొప్పి

కను బొమల్ ముడిలేక కదలిక లేని
కను ఱెప్ప కొస వెంట్రు కలతోడ నొప్పి
క్రింది మొగము లైన కిరణాల చూడ్కి
పొందుగా నా సాగ్ర మందు నె క్కొలిపి
ఆసీనుడై యున్న హరుని వీక్షించె
ఆ సన్న మరణుడౌ ఆ మదనుండు.

చలన శూన్యుండయి శ్వాసలు గట్టి
అలలేమియును లేని - అంభోధి బోలె
గాలిని బంధించి కదలిక లేక
గాలి సోకని దీప కళిక చందమున
తరగలు లేని ఉదధి నాథు రీతి
మెఱుము నుఱుము లేని మేఘంబుభాతి
ఆసీనుడై యున్న హరుని వీక్షించె
ఆసన్న మరణుడౌ ఆ మదనుండు.

ఘోర తపస్సుచే బుట్టిన వేడి
ధారిగా బ్రహ్మరంధ్రంబును వెడలి
శిగ పైని పూపైన చిన్ని జాబిల్లి
తొగ కాడ మాదిరి తెగవాడిపోవ
ఆసీనుడై యున్న హరుని వీక్షించె
ఆసన్న మరణుడౌ ఆ మదనుండు.

తొమ్మిది వాకిళ్ళ గమ్మున మూసి
నెమ్మనము సమాధి నిలువంగ జేసి
తనను క్షేత్రజ్ఞులు గన నక్షరునిగ
తనయందు పరమాత్మ దను జూచు కొనుచు
ఆసీనుడై యున్న హరుని వీక్షించె
అనన్య మరణుడౌ ఆ మదనుండు.

మనసిజుండప్పుడు మనసుచే నైన
కనరాని నిటలాక్షు గని - ఆ దూరమున
భీత కంపితుడౌచు విల్లు నమ్ములను
చేతుల జారెడు రీతిగా నందు

సరిగ - ఆ వేళకే శైల రాట్పుత్రి
అరుదెంచె జెలికత్తె యల తోడ నటకు
అయమ్మ సౌందర్య మా మన్మథునకు
పోయిన శక్తి ని పురి కొల్పె మరల.

కనక వర్ణపు కర్ణికారముల్ దాల్చి
మమ గెంపుల అశోకపు ననలు ముడిచి
ముత్యాల వావిలి పూవులు పెట్టి
ప్రత్యక్షముగ - అట పార్వతి రాగ
ఆ యమ్మ సౌందర్య మా మన్మథునకు
పోయిన శక్తి ని పురికొల్పె మరల.

చివురుల తో గూడి పువ్వు గుత్తు లలరి
నవకం బు మీరెడు నడదీవె వోలె
బాలార్క రుచి నొప్పు వసనంబు గట్టి
పాలింప్ల బరువుతో వంగి నడచెడి
ఆ యమ్మ సౌందర్య మా మన్మథు నకు
పోయిన శక్తి ని పురి కొల్పె మరల.

స్థా న వియడు మడుడు తా దాచుకొన్న
ఆ నాభి రెండ వ దది యేమొ యనగ
జఘన భారము వల్ల సారెకు జాలు
జఘన సూత్రంబు గా సవరించు కొన్న
విరుల పొగడ దండ మరి మరి తనదు
కరముల నెగ ద్రోయు గౌరిని జూచె
ఆ యమ సౌంర్య మా మన్మథునకు
పోయిన శక్తిని పురికొల్పె మరల.
నెత్తమ్మి వాసన నిట్టూర్పుగాలి
చిత్తంబు నకు - ఆస జెందింపనేమొ?
మత్త ద్విరేఫంబు మాటి మాటికిని
అత్తన్వి బింబాధ రా సక్త మగుట
బెదరు చూపుల తోడ వే హాలు దాని
అదలించు - చేతి లీ లారవిందమున

ఆయమ్మ సౌందర్య మా మన్మథునకు
పోయిన శక్తిని పురికొల్పె మరల.

రతిదేవి కేనియు లజ్జ పుట్టించు
అతిరూపవతిని పార్వతిని జూడగనె
అంటిన గండెడు - అలరు విల్కాడు
దంటయై ధైర్యంబు తలగ నీ కుంద
విజితేంద్రియుండైన విశ్వ నాయకుని
విజయేచ్ఛ శరమేయ వేగిర పడియె
సరిగ నప్పుడె భవిష్యద్వర్తి యైన
హరుజేర వచ్చె నా యచలేంద్రు తనయ.

అప్పుడే ఆత్మలో నాత్మ దర్శించి
చప్పున యోగంబు చాలించె శివుడు
శివుడు వాయువు గట్టి చేయుచో దపము
భువిని తేలిక గాను మోయు శేషుండు
కడు భారమున మోయగా నిశ్వసించి
విడిచె విశ్వేశుండు పీ రా సనంబు

నందీశ్వరుడు శివు నకు మ్రొక్కి ద్వార
మందు సేవాగత యగు గౌరి గూర్చి
విజ్ఞాపనము చేసి విభుని భ్రూసంజ్ఞ
ఆజ్ఞా తుడై పంపె నామె వచ్చుటికి

శ్రీ పార్వతీ దేవి చెలికత్తె లప్పుడు
ఆ పర్వత వనుల - అందందు దిరిగి
స్వయముగా గోసిన పల్లవ పుష్ప
చయముల దోసిళ్ల జల్లి నారపుడు
త్రిజయను పాదప్రదేశంబు లందు
ప్రణిపాత పూర్వక ప్రమరాంజలులుగ

ఉమయు ముంగురులలో నుండి జాఱుచున
రమణీయ కర్ణకారం బది వ్రేల
చెవినుండి తిన్నని చివురులు తాల
శివుని కౌదల వంచి చేసె వందనము.
కృత నమస్కృతి - ఆ గిరిజనుజూచి
పతిని బొందు మనన్య భాజను నంచు
పరమేశుడు యథార్థ ఫణితి దీవించె
గిరిరాజ తనయ కోర్కెలు ఫలియించె

మహనీయులకు నోట మాట లెన్నడును
వహియింప వయధార్థ భావరీతులను
అదను కో సంబవి - అగి యున్నట్టి
మదనుండు శలభమై మంటపాల్గాగ
పార్వతి దరియుచో శివుని లక్ష్యముగ
మౌర్విని స్ఫాళియించె మాటిమాటికిని

తపము వేళలయందు జపమాల లీల
ఉపయోగ పడునని యో యేమొ కాని
సరిగ నప్పుడె గౌరి అరుణుని వేడి
కిరణాల నెండించి కీల్కొల్పి నట్టి
తామర పూసల తావళము తన
కోమల కరమున స్వామి కందించె.
శ్రితపక్షపాతియౌ శివుడు నా సరము
ప్రితి గృహీతుండు గా మతి సమ్మతించె.
స్మరుడు సమ్మోహ నాస్త్రంబును దీసి
సరగున వెడవింట సంధించి పై చె
చంద్రోదయారంభ సమయమ్మునందు
సంద్రంబు చలియించు చాడ్పున - కొంత
పరిలుప్త ధైర్యుడై పరమేశ్వరుండు
అరుణ బింబాధర యైన - ఆ గౌరి
మోము వీక్షింపగా ముచ్చట పడియె
కాము డెంతలు సేయ గా గల్గె నౌరః

ఉమయును - పూచిన కదంబమువోలె నౌచు
అమరు పుల్కలు మేన అధికంబు కాగ
ప్రకటిత శృంగార భావ రమ్యముగ
చకిత చంచల విలోచనముల గనుచు
జిలిబిలి సిగ్గు మొల్కలు మోసులెత్త
తల యొయ్యారంబుగా - తా వంచుకొనియె

ఇంద్రియ జేతయౌ ఈశ్వరుండపుడు
ఇంద్రియ సంక్షోభ మెల్లొ వారించి
చిత్త వికార నిమిత్త మరయుచు
అత్తఱి - చూడ్కుల - అటు నిటు బఱపె

కుడికంటి కొనదాక కడులాగి పట్టు
పెదవింటి బాణంపు - పిడికిలి వాని
వ్రాలి యుంచుక వామ పాదంబు వంచి
ఆ లీఢ పాదుడై - అలరెడు వాని
సంద్ర మౌనట్లు బాగుగ లాగియున్న
పుంద్రేక్షు చాపంబు పూన్చిన వాని
ప్రహరణోద్యుక్తుడై పరగెడువాని
ఆహికులాభరణుడా - అంగజు జూచె.
కృత తపశ్చర్యా ప్రవృద్ధ దారుద్రి
వతిశయ భూరిగ్రింధి కాపరిధృష్యుండు
ఆ శివుని నొసంటి దగు కంటినుండి
ఆ శుశుక్షణి కీల లంతలో దోచె.
వలదు వలదు ప్రభూ! వల దల్కయంచు
పలవల దేవతల్ పలికెడు లోనె
హరనేత్ర సంజని తాగ్ని మాలికలు
మదుని రవంతలో మసిమసి జేసె

పతి భస్మ సాత్కృతి రతి చూచియెదుట
అతి దుఃఖ వివశయై అపుడె మూర్ఛిల్లె
ఆ మూర్ఛ పతి వియోగాత్యంత దుఃఖ
మేమాత్రము దెలియ దీ కొంత సేపు
హరుడు తపోవిఘ్న కరుడంచు గినిసి
మరుని దగ్ధము చేసి, మరియోగమునకు
స్త్రీ సన్నిధానంబు చెఱుపనియేమొ?
పాసె నచ్చటు భూత వర్గంబు తోడ.
తను సేవన కొసంగు తండ్రి కోరికయు
తనదు సౌందర్య మింతయు వృధ కాగ
తనచెలు లెదుటనే తనకిట్లు లగుట
మనమున తా నవమానియై గౌరి
మానవి వగపుతో మరి సిగ్గుతోడ
తా నేగె శూన్య చిత్తము తోడ గృహము
శర్వాని, ఆ మహా సంరంభమునకు
పార్వతి భీత విహ్వల చిత్తయగుచు

కనులు మూసికొనుచు కరము దుఃఖింప
జనకుడు గిరిరాజు కనికర మెసగ
దంతావలగ్నమౌ తామర తూడు
దంతావళం బెట్లు తాల్చు నారీతి
చేతులతో నెత్తి చిన్నారికూతు
ప్రీతితో నింటికి వెనగొంచుబోయె.

-: చతుర్థ సర్గ :-

వివశయై పడియున్న వెలది యారతిని
అవబోధితను జేసె - ఆ మాయ బ్రహ్మ
దుర్భర వైధవ్య దుఃఖానుభూతి
గర్భ నిర్భేదంబు గావింప నేమొ?
ఎంత చూచినగాని తృప్తి చేకురని
కాంతుని రూపంబు గల రతిదేవి
తెలిసి మూర్ఛను దిశల్ తిలకించుగాని
తెలియదు పతిరూపు తీఱిన విధము

జీవిత నాథః సజీవుండ వగుచు
నీ వుంటివేయంచు వేవేగ లేచి
పురుషాకృతిని తన ముందు కన్పించు
హరకోప శిఖి భస్మ మది యొండెగాంచి
ఎద బాదుకొంచు హాః యిదియేమియంచు
మదనుని యిల్లాలు మన్యు వేగమున
పుడమిపైబడి చమల్ బూడిదగ్రమ్మ
ముడిబడి వెంట్రుకల్ ముందు బడంగ
విలపించె - ఆయమ విలపించుచుండ
విలపించె వనమెల్ల విలపించె దిశలు

ఓ ప్రియ! ఏరూప ముపమాన మగుచు
సుప్రసిద్ధంబయ్యె సుందరాంగులకు
ఆ నీదు రూప మిట్లయి పోయి యుండ
ఈ నా కనుల తోడ — ఈక్షించి కూడ
ఎద యింత లింతలై ప్రీలి చానైతి
హృదయంబు కాఠిన్య మే స్త్రీల కకట!
తామర తీవ కాధారంబు నీర
మాపెయి నీవు నా కాధారమయ్యు
క్షణములో ప్రేమపాశంబు త్రెంచి
నను వీడి పోయితి నాధ! యెక్కడికి?
ప్రాణేశ! నీ కెట్టి ప్రతికూల గాను
ప్రాణంబు ప్రాణమా! పలుక నప్రియము
నీవు నా కట్టులే కా వప్రియుడవు
ఏవిధంబుగ లోప మెఱుగనే యెఱుగ
ఏకారణములేక ఏమికారణము?
శోకించు నన్నీవు చూడ కున్నావు
పొరపాటుగా నన్ను పెరదాని పేర
త్వరపడి పిల్చిన తప్పిదమునకు
కటి సూత్రమున నిన్ను గట్టి వైచితిని
కటకటా! అది నీవు కసిగొని నావా?
కర్ణావతంసమా కల్వ తోగొట్టి
దుర్ణయం బొక్కటి తొల్లి చేసితిని

ఆ పుష్పొడి పడి నీ యక్షుల కెంతో
రావు గల్గించె - ఆ నా పాపమునకు
ప్రతికృతి గావింప భావించి నావా?
రతి పతీ: ఏల వర్మన మీవు నీవు
హృదయ వాసినటంచు మదనః నా ప్రీతి
కెది పల్కితివొ మాట - అదియెల్ల కల్ల
అది నిజమైన నీ కాశ్రయ మైన
యదినేను నేమండ ఆక్కటా: నాదు
హృదయంబులోని నీ వెల్లు రూపతితి
ఇదినీదు కైతవ మే యగు నాకు
పరలోక గతుడైన వాడవు నీవు
స్మర! నిన్నను సరింతు సహగమనమున
నను గ్రహించిన వగపు నాకేమి లేదు
జనుల లోకులనె వంచన చేసె బ్రహ్మ.
నిఖిల లోక సుఖంబు నీ యధీనంబు
నిఖిలంబుఖిలమెకా నీవు లేకున్న
కటుకైన చీకట్లు క్రమ్మిన నిశల
ఒఱుపైన ఉఱుములే ఉఱిమిన వేళ
చిటపట చినుకులు చెలగిన వేళ
కటకటా! కాంతల కాంతులకపుడు
ఎవరయ్య! కూర్చెద రీవుగాకుండ?
ఎవరయ్య! చూపెద రీ లోక సుఖము

ప్రియ విలాసినులను ప్రియులతోఁగూర్పు
ప్రియః నీవులేక అప్రియమె సర్వమును
వారుణీరసపాన పరవశలైన
నారీమణుల చెల్ల నటనంబె సూపెః
శ్రీకుమారః కిఘావ శిష్టుండ వగుట
నీ కాప్త బంధుడౌ రాకేందు డెటిగి
అసిత పక్షం బది – అరిగి నప్పటికి
కృశత తిన్నగబాయు క్లేశంబు వలవ
హరి తారుణంబునై – అలరువృంతంబు
స్ఫురియించు నయ్యాది పుంఖంబుగాగ
గలనాద కోకిలా కంత కాహళులు
పలుపగ నా ధనుర్జ్యా టంకృతులుగ
నవచూత పల్లవ నారాచ మింక
ఎవనికి ఘటియించుః ఈ వసంతుండు
నీవు గుణంబుగా నెటి నారిగూర్తు
వేవి తుమ్మెద లవి యిప్పుడు చూడుః
వనవింటి మొనగాడ! నాథ! నే నేడ్వ
అనుమోదనంబునే ఆచరించెదిని
పునరుత్థితుండవై పొందె నీ పూర్వ
ఘన జగన్మోహనాకారంబు నాథః
సహజ మృదు స్నాన శౌండంబులైన
బహుళ పికాంగనా వారంబు నింక

రతి మాతికా స్థాన రమ్యాకార్యమున
అతిశయంబుగ - ఈయు మాదేశములను
నతి పూర్వకాభ్యర్థ నా ప్రాపకములు
అతిశయ సాకంపి తాశ్లేషణములు
సుమధురై కాంతిక సురత భోక్తృములు
సుమశరః తలపున జొచ్చి నయపుడు
కాంతి యేరీతిని జనియించు నాకు!
సాంప్రత మేరీతిని వశపడు నాకు?

రతిపండితుడ! నీవు రచియించి నట్టి
అతిమృదు కుసుమ సమాలంకిరణము
ఇది యింక చెఱిగి పోనేలేదుగాని
హృదయేశ! చెఱిగి పోయితివి నీవకట!
క్రూరాత్ములగు సురల్ కోరి నా కీవు
పారాణి రచియించు పనిమీదనుండ
ఏమొ మున్గినయట్లు కెడద దలంచి
ఓ హెహె మిగిలె నీ యెడమ పాదంబు
ఇది పూర్తి సేయంగ - ఏతెమ్ము మదన!
కొదవగా నిటులుండ గూడదు మదన!
దివిని ని న్నప్సర స్త్రీలు జాణతను
ప్రవిలోభమునకు - పాల్పఱుచు నీలోన
అనల మార్గంబున - అరుదెంచి నీదు
అనిశాంకాశ్రియ మాచరించెదను

హృదయేశ! నినుజేరు టిది నిజమైన
మదనుని యిల్లాలు మదనుని బాసి
నిమిసముండె నను నింద నాకొకటి
అమరి యుండును గదా! ఆ కల్పముగను
మరణ మందిన నీకు మన్మనో నాథ!
చరమంపు క్రియలైన సలుపుదుమన్న
ప్రాణంబుతోడ రూపంబును గూడ
క్షీణింప జేసెగా శివుని కోపాగ్ని
శరము వంకర లేవొ సరిచేసికొంచు
కురువృపై - అయ్యిక్షు కోదండముంచి
చిఱునవ్వుతో ఏదొ చెప్పుచు మధున
కొఱగంట నను జూచు టొకనాడు మఱిన
నీ కిష్టుడు సఖుండు నెఱి పూలతోడ
నీకు బాణము కూర్చ నేరుపు కాడు
ఆ వసంతుండేడి? హరుని కోపాగ్ని
నీ వలె గాడుగా నిశ్శేషముగను.

విషమాస్త్రు సతినోట వెడలు నీమాట
విషదిగ్ధ శరముగా భేదింప మనసు
అమని - ఆ దీనురాలి నోదార్ప
ఆమెకు గనుపించె - అంతలోపలనె.

అమ్మథు నీక్షించి - ఆరతీదేవి
బొమ్మ గాదుకొనుచు రోదించె మిగుల
బిందుగు లెదుటను ద్వారముల్ తెఱచి
ముందు పర్విడు వచ్చు వో దుఃఖ ఝరులు
ఓ వసంతుడః చూడు మోయిః నీమిత్రు
డేవిధి నుండెనో యిచ్చోట నిదిగోః
బూడిద యిద్ది కపోత కర్బురము
పోడు గాలియు చిమ్మి పైచెడు నకటః
కాపయ్య మన్మథాః రమ్ము వీడిదిగోః
నీ వసంతుడు వచ్చె నీవాడు చూడుః
నాకు నీ దర్శన మికున్న మానె
నీకార్మ్య వెలికైన నీవగవడుము
స సురాసుర జగమ్ము క్షణములో నీదు
కుసుమాస్త్రమునకు లోకువ చేసివైతుః
ఆ ప్రభావంబున రతిముఖ్యు డితడు
నీ ప్రియమాధవు నీవేల కనవు?
అనిలాహతంబైన ఆదీపమట్లు
మనసిజుండైనాడు మరిరాడు మధుడః
ఆదీపము దవాగ్నియైన యీ నేను
దోషాయ మానసు దుఃఖధూమితను
ఆశ్రయ వృక్షంబు హాస్తి కూల్పంగ
ఆశ్రితయగు లత అడియునై నటుల

మధుపః విధాత నన్మాని నీ సఖుని
వధియించి తా నర్ధ వధముచేసినను
చంపకుండంగనే చచ్చితి నేను
చంపి నాపతి విధి చంపెను నన్ను
ఓయి వసంతః దుఃఖోపేతనగుట
చేయుదు నెటులేను చితి పేర్పుకొనుట
అదిసేయు మామాత్రి మగ్గినంటించి
మదనుతో ననుజేర్పు మా బంధుడీవు
మెలపు దీపెయు పోవు మేఘంబుతోనె
నెటి వెన్నెలయు బోవు నెలరాజుతోనె
పతితోడనే పోవు సతియును గూడ
క్షితియందు నీయది సిద్ధంబు సూపె
సొగసు మీరెడు నాదు మగని బాడిపను
తెగమారి పోలున దేహంపు లతను
చిగురుటాకుల తోడి సెజ్జపై బోలె
రగిలెడు - అగ్గిలో - తగజేర్పుదాన
మా యిద్దటికి మున్ను మాధవా! నీవు
సాయపడితి పూల శయ్యలు పటచి
అంజలి పట్టి నిన్నర్థింతు నిపుడు
నెంజిలి పడక మాకుం జితి గూర్పు!
చితిపేర్చి నా మేను శిఖినంటుకొనగ
జతచేయు దక్షిణ శ్వాసనముల్ త్వరగ

నీ వెఱుంగుదు చైత్రా! నీ స్నేహితుండు
నే వినా నిముసంబు నిలువనోపండు
ఇదుమయ్యా! మాకు- ఒజలాంజలినికే
ఎవపక త్రావుదు మేమిద్దఱమును
ఒడయని కటుత్రావ దొప్పిదమగును
పిడిగ ద్రావుట యన్న - ప్రియాని కప్రియము
ఇదిగాక మాధవా! యింకొకమాట
మనసున కవియన్న మక్కువ కాన
పరలోక పిండ తర్పణ వేళలందు
మరచి పోవకుమయా! మామిడిపూలు

అని వచియించి దేహత్యాగమునకు
మనమున నిశ్చయంబును జేసికొనగ
ఎండిన మడుగులో - ఎడరొందు మీను
నిండుగా దొలకరి నెఱబోచినట్లు
అశరీరవాణి - ఆ య్యశరీరు రాణి
ఆ శోకంబు తొలగంగ - అదె నీమాట
మగువలమిన్న! ఓ మరుని యిల్లాల!
తెగువను మానవే ధీరాతి ధీర!
శివకర్త త్వరలోనె నీ కగుపించు
నీ భయం బుడుగవే! నెలరాజ తనయ!
ఒక పాపమున జేసి- ఉగ్రు కోపాగ్ని
అకట! నే డిట్లయ్యె - అదివిసుబాల!

అజునిపై మన్మథుం దమ్ములనేసి
నిజతనూజను వాణి నే కోరఁజేసె
పొరపాటును గ్రహించి పరమేష్ఠి బ్రహ్మ
ఉరవడించెను – ఇంద్రియోద్ధతి నణచి
కుపితుడై మారుని – కొఱకొఱ జూచి
శపియించి నాపద్ధ– శర్వు కోపాగ్ని
శలభంబు కమ్మంచు– సలిపిన కర్మ
ఫలితంబు ననుభవింపక తీరదెపుడు.
అల ప్రజాపతి ధర్మ మనెడు వారపుడు
వలరాజు లేకుండ ప్రజ యుండదనుచు
జలగర్భుని వేడె శాపంబుద్రిప్ప
జలధర నుశనిని జలమును గూర్చు
అటు మహాత్ములు నిగ్రహానుగ్రహములు
ఘటియింత్రు నియతులు గావుటజేసి
అలుకను దిగద్రావి – అప్పుడా బ్రహ్మ
సెలవిచ్చి నా దక్ష శివ పార్వతులకు
పరిణయంబుజరిగి వారి సుభావ
సరసముల కత్యవ సరమౌట మదని
మరి బ్రతికించును మదనారియంచు
మరిమరి శ్రీ పితామహుడు తాజెప్పె.
ఐదువరాల! భావ్యర్థ సంగతికి
నీ దేహ మిలపైన నిలువుకోవమ్మ!

ఎన్నాళ్ళో- అన్నాళు లీ వియోగంబు
కొన్నాళ్ళ కగును నీకుం బ్రియాగమము
చండాంశు దీప్తికి- ఎండినమడవు
నిండదే వర్షంపు నీరదాగతిని
అనియిట్టు లశరీరి యైన భూతంబు
మనసెఱు నిల్లాలి మరణయత్నంబు
విని వారణముసేయ విశ్వాసిమధుడు
తనదు మాటను నామె దగ నూఱడించె
అంతరతి- ఉపప్లవాంతంబుకొఱకు
ఎంతేని - ఆశ బ్రతీక్షించు నెపుడు
పగలు కళాహీనయగు చంద్రరేఖ
తగజూచు రాత్రికై తానెట్టు లటుల.

-: ఫ ల శ్రు తి :-

ఇది రతిమన్మథ మిది రతీదేవి
హృదయేశునకు నొసరించు ప్రతీక్ష
ఇది పఠియించిన- ఎంతయు వినిన
ఒనరు సతీపతి యోగైక శుభము
తెలుగు వారి కొఱకు - తీరు తీయముగ
తెలిగించి నాడను ద్విపద సాహితిని
ప్రకట శారదేశ్వరీ వరకృపాలబ్ధ
సుకవితా దుర్యుంత సుకవీంద్రహితుడ
అవని- పింజల గృహ వ్యాయుడ - కాశ్యపద
శివశంకరుడను సోమశేఖరాఖ్యుడను